కాలజ్ఞానం

దినఫలం

జూన్ 23, 2022

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉన్నా, ఆచితూచి ఖర్చు చేయడం చాలా మంచిది. ఆరోగ్యం పరవాలేదనిపిస్తు ంది. దేవుడి మీద భక్తి బాగా పెరుగుతుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ఆశించిన స్థాయి లో వ్యాపారులు లాభాలు ఆర్జిస్తారు. ఎవరికీ హామీలు ఉండవద్దు. ప్రేమ వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఉద్యోగ జీవితం సాఫీగా సాగిపోతుంది.

వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

ఆదాయం పెరిగే అవకాశం ఉంది. అనవసర ఖర్చుల్ని తగ్గించుకోండి. స్నేహితుల సహాయంతో కుటుం బానికి సంబంధించిన ఒక పెద్ద సమస్యను పరిష్కరించుకుంటారు. ఉద్యోగంలో హోదా  పెరుగుతుం ది.  పెళ్లి ప్రయత్నాలు కలిసి వస్తాయి. పిల్లల్లో ఒకరికి మంచి ఉద్యోగం లభిస్తుంది. వ్యాపారులకు అను కూలంగా ఉంది. ప్రేమ వ్యవహారం ఫలిస్తుంది.

మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. తనకు మాలిన ధర్మంగా ఇతరులకు ఇతోధికంగా సహాయపడతా రు. ఆదాయం నిలకడగా ఉంటుంది. ఉద్యోగం విషయంలో కొద్దిగా ఆందోళన చెందుతారు. భార్యాపిల్ల లతో కాలక్షేపం చేస్తారు. ఇరుగు పొరుగుతో విభేదాలు తలెత్తుతాయి. వ్యాపారులు మరింత శ్రద్ధ  తీసు కోవాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు ఫలిస్తాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో అధికారుల సహాయ సహకారాలు లభిస్తాయి. బంధువర్గంలో మంచి పెళ్లి సంబంధం కుదురుతుంది. పిల్లల నుంచి శుభవార్తలు వింటారు. అంతా మీరనుకున్నట్టుగా జరగకపోవచ్చు. ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలుంటాయి. పలుకుబడిగల వ్యక్తులు పరిచయమవుతారు. వ్యాపారులు కష్టపడాల్సి ఉంటుంది. ప్రేమ  వ్యవహారాలు ఫలిస్తాయి.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)

ఆశించినంతగా ఆదాయం పెరుగుతుంది. అనవసర ఖర్చులు తగ్గించుకుని అప్పులు తీర్చుకునే కార్యక్రమం చేపడతారు. భవిష్యత్తులో మీకు ఉపయోగపడగలవారితో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగ,  వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రేమ వ్యవహారాలలో విజయం సాధిస్తారు. పిల్లల నుంచి శుభవార్తలు వింటారు.

కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

కలిసి వచ్చే కాలం ఇది. ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. తలచిన పనులు చాలావరకు నెరవేరుతాయి. వివాహ ప్రయత్నాలు ఫలించే అవకాశం ఉంది. విదేశాల్లో ఉన్న సంతానం నుంచి  శుభవార్తలు వింటారు. వ్యాపారుల లాభార్జన నిలకడగా కొనసాగుతుంది. ప్రేమ వ్యవహారాలు ముందడుగు వేస్తాయి. ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

ఉద్యోగంలో ఒత్తిడి పెరిగినా సత్ఫలితాన్నిస్తుంది. కొందరు చిన్ననాటి స్నేహితులతో మంచి కాలక్షేపం చేస్తారు. ఖర్చులు పెరగడంతో అదనపు ఆదాయం కోసం ఆలోచిస్తారు. పిల్లల్లో ఒకరికి మంచి కంపెనీలో ఉద్యోగం లభిస్తుంది. వ్యాపారులకు ఆర్థిక ప్రయోజనాలు సిద్ధిస్తాయి. ఆర్థిక లావాదేవీలు మంచి ప్రయోజనాలను ఇస్తాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

వ్యాపారులకు నిలకడగా లాభాలు కొనసాగుతాయి. ఉద్యోగంలో పై అధికారులు ఎంతగానో ప్రోత్సహిస్తారు. అప్పో సొప్పో చేసి ఇల్లు కొనుక్కోవాలని గట్టి నిర్ణయానికి వస్తారు. రావాల్సిన డబ్బు చేతికి అందుతుంది. వృత్తి నిపుణులు బాగా కష్టపడాల్సి ఉంటుంది. పరిచయస్థులతో వివాహ సంబంధం కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం జాగ్రత్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

గురు, శని గ్రహాల అనుగ్రహం వల్ల కొన్ని శుభవార్తలు వింటారు. శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా బాగా కలిసి వస్తుంది. బంధుమిత్రుల్లో పలుకుబడి పెరుగుతుంది. విదేశీ సంస్థలో ఉద్యోగం లభిస్తుంది. మీ ఆస్తి విలువ పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాల వారికి సమయం అన్ని విధాలా అనుకూలంగా ఉంది. ప్రేమ జీవితం బాగుంటుంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

ఉద్యోగంలో అదనపు బాధ్యతలు అప్పగించడం జరుగుతుంది. అనారోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. ప్రేమించినవారితోనే వివాహ సంబంధం ఖాయమవుతుంది. మిత్రుల ఆర్థిక సహాయం అందిస్తారు. వ్యాపారులకు బాగా అనుకూలంగా ఉంది. ఆర్థిక లావాదేవీలకు, స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండడం మంచిది. ఒక స్నేహితుడిని సమస్య నుంచి తప్పిస్తారు.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

ఏలిన్నాటి శని కారణంగా 'అనుకున్నది ఒకటి అయ్యేది ఒకటి' అన్నట్టుగా ఉంటుంది. ఆరోగ్యం మీద ఒక కన్ను వేసి ఉంచండి. విహార యాత్రకు వెళ్లడం ఉత్తమం. ప్రతి పనికీ బాగా చెమటోడ్చాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీలకు, స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. వ్యాపారులకు కొద్దిగా బాగుంటుంది. ప్రేమ వ్యవహారాలలో ఎదురు దెబ్బలు తగలవచ్చు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఉద్యోగపరంగా శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆకస్మిక ధనలాభానికి అవకాశం ఉంది. మీ వల్ల కొందరికి కొన్ని మంచి పనులు జరుగుతాయి. వృత్తి నిపుణుల జీవితంలో సానుకూలమైన మార్పు ఉంటుంది. వ్యాపారులకు అనుకూలంగా ఉంటుంది. ఆశించిన స్థాయిలో స్వయం ఉపాధివారు పురోగతి సాధిస్తారు. ప్రేమ వ్యవహారాల్లో ముందడుగు వేస్తారు.